www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 279 | బుధవారం | 12- 03 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజిలు : 8 | వెల : 4

## బాణాపురం బైపాస్ రోడ్డు పై అండర్ పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలి



3

## తమిళం రాయడం, చదవడం తెలియాల్సిందే

– స్పష్టం చేసిన హైకోర్టు



తొలిఅడుగు, చెన్నై: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగంలో చేరాలంటే తమిళం చదవడం, రాయడం తెలిసి ఉండాలని హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. 2022లో విద్యుత్ బోర్డులో జూనియర్ అసిస్టెంట్ గా చేరిన తాను రెండేళ్లలో తమిళ భాషా పరీక్షలో ఉత్తర్ణత కాకపోవడంతో తనను

2

## భారత్‌లోకి అక్రమంగా చొరబడితే 7 ఏళ్ల జైలు శిక్ష..

### లోక్‌సభలో ది ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు



తొలిఅడుగు, న్యూఢిల్లీ : లోక్‌సభలో ది ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టింది. బిల్లును లోక్‌సభలో కేంద్ర మంత్రి నిత్యానందరాయ్ ప్రవేశపెట్టారు. అక్రమచొరబాటుదారులకు కఠిన శిక్షలు విధించేలా చట్టం రూపొందించింది ప్రభుత్వం. భారత్‌లోకి అక్రమంగా చొరబడితే 7 ఏళ్ల జైలు శిక్ష.. రూ.5 లక్షల జరిమానా విధించే అవకాశం ఉంది. అక్రమంగా

2

# యువత కోసం రాజీవ్ యువ వికాసం

- రూ. 6 వేల కోట్లతో 5 లక్షల మంది యువతకు స్వయం ఉపాధి పథకాలు
- గత దశాబ్ద కాలంగా యువ వికాసాన్ని విస్మరించిన బిఆర్ఎస్ ప్రభుత్వం
- మార్చి 15 నుంచి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ
- ఏప్రిల్ 6 నుంచి దరఖాస్తుల పరిశీలన లబ్ధిదారుల ఎంపిక
- జూన్ 2న ఎంపిక చేసిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ
- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



తొలిఅడుగు, హైదరాబాద్ : రాజీవ్ యువ వికాసం ద్వారా రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ నిరుద్యోగ యువతీ యువకులకు రూ.6 వేల కోట్లతో ఐదు లక్షల మందికి స్వయం ఉపాధి పథకాలు అందిస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్ వీర వనిత చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడారు. యువత వికాసం గురించి గత బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా పట్టించుకోలేదని, ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే యువతకు స్వయం ఉపాధి పథకాలు అందించి వారి అభ్యున్నతికి దోహదపడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని ఈ సందర్భంగా వివరించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్లను గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల నిరుద్యోగ యువతీ యువకులు స్వయం ఉపాధి పథకాలు అందక పోవడంతో ఇబ్బందులు పడ్డారని వివరించారు. ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకు న్నందున ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా యువతకు రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఒక్కో లబ్ధిదారుడికి 3 లక్షల చొప్పున సాయం చే యాలని ప్రభుత్వం తీసుకున్న

2

## విజయసాయిరెడ్డికి నోటీసులు



తొలిఅడుగు, అమరావతి : మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి మంగళగిరి సీఐడీ పోలీసులు నోటీసులు జారీ చేశారు. మార్చి 12 అంటే.. బుధవారం విచారణకు రావాలని ఆదేశించారు. కాకినాడ పోర్టు వాటాల బదిలీ విషయంలో విజయసాయిరెడ్డిపై కేసు నమోదైంది. తన నుంచి అక్రమంగా పోర్టు వాటాలను బదిలీ చేయించుకున్నారని విజయసాయిరెడ్డిపై కేవీ రావు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణకు రావాలంటూ సీఐడీ అధికారులు

2


## ఐసెట్ 2025 నోటిఫికేషన్ విడుదల



తొలిఅడుగు, అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి యూనివర్సిటీలు, అనుబంధ కళాశాలల్లో ఫుల్ టైమ్ ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు ఇంటిగ్రేటెడ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపీ ఐసెట్) 2025 నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ స్టేట్

2

## నా బిడ్డ భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని నేను మీడియా ముందుకు రావట్లేదు



తొలిఅడుగు, హైదరాబాద్ : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్య కేసులో సోమవారం నల్గొండ ఎస్సీ ఎస్టీ కోర్టు తుది తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ తీర్పుపై తాజాగా మృతుడు ప్రణయ్ భార్య అమృత స్పందించారు. ఇన్నేళ్ల నిరీక్షణ తర్వాత మాకు న్యాయం జరిగిందని, ఇప్పటినుంచైనా ఈ పరువు పేరుతో జరిగే నేరాలు ఆగుతాయని ఆశిస్తున్నాను అని పేర్కొన్నారు. అలాగే ఈ ప్రయాణ ంలో తమకు అండగా నిలిచిన పోలీస్ శాఖ, న్యాయవాదులు, మీడియాకు ధన్యవాదాలు తెలిపారు. నా బిడ్డ భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని నేను

2

## కూటమి ప్రభుత్వం అంగన్వాడీలకు అన్యాయం చేస్తోంది



తొలిఅడుగు, విజయవాడ: అధికారం లోకి వచ్చిన వెంటనే అంగన్‌వాడీలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు వారికి తీరని అన్యాయం చేస్తోందని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ.. మాట తప్పి మోసం చేయడం అంటే ఇదేనని.. తమ గోడు వినిపించాలనుకున్న అంగన్‌వాడీలను ఎక్కడికక్కడ నిర్బంధించడం నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. వారి గొంతు నొక్కి, ఆందోళలను

2

## కేసీఆర్ జీతం నిలిపివేయండి



తొలిఅడుగు, హైదరాబాద్ : మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేశారు. కేసీఆర్ ప్రతిపక్ష నేతగా జీతభత్యాలు పొందుతూ అసెంబ్లీకి రావడం లేదంటూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, అసెంబ్లీ సెక్రటరీకి హస్తం నేతలు ఫిర్యాదు చేస్తూ వినతి పత్రం అందజేశారు. మాజీ సీఎంకు వేతనం నిలిపివేయాలంటూ కాంగ్రెస్ లీడర్లు కోరారు. అలాగే ఇన్ని రోజులు కేసీఆర్‌కు ఇచ్చిన జీతాన్ని కూడా రికవరీ చేయాలని డిమాండ్

2

## అరవింద్ కేజ్రీవాల్‌కు మరో ఎదురుదెబ్బ!



తొలిఅడుగు, న్యూఢిల్లీ : ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే ఢిల్లీలో అధికారం కోల్పోయిన బాధలో ఉన్న ఆయనకు ఇప్పుడు రౌస్ అవెన్యూ కోర్టు షాకిచ్చింది.

2

## వారంలోగా ఇళ్ల ప్రక్రియ పూర్తి



తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. వారంలోగా ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ పూర్తి చేస్తామని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. మూడు, నాలుగేళ్లలోగా పేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామని ఆయన చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లు నిర్మిస్తామని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు తాము వడ్డీలు కట్టడానికే

2

## త్రిభాష విధానం అమలు



తొలిఅడుగు, అమరావతి : దేశ వ్యాప్తంగా త్రిభాషా విధానాన్ని అమల్లోకి తీసుకు వచ్చేం దుకు కేంద్రం వడి వడిగా అడుగులు వేస్తుంది. ఈ నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ తనదైన

2

# విజయసాయిరెడ్డికి నోటీసులు

మొదటిపేజీ తరువాయి

నోటీసుల్లో పేర్కొన్నారు. బుధవారం ఉదయం 11 గంటల కల్లా మంగళగిరి సీఐడీ కార్యాలయం వద్ద విచారణకు హాజరు కావాలంటూ ఆదేశించారు. కేవీ రావు ఫిర్యాదు మేరకు కాకినాడ పోర్టు వాటాల బదిలీపై సాయిరెడ్డితోపాటు మొత్తం ఐదుగురిపై సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో ఏ-1 విక్రాంత్ రెడ్డి, ఏ-2 విజయసాయిరెడ్డి, ఏ-3 శరత్ చంద్రారెడ్డి, ఏ-4 శ్రీధర్, ఏ-5గా అరబిందో రియాల్టీ ఇన్ఫ్రా ఉన్నారు. మరోవైపు ఇదే కేసులో ఈడీ ఎదుట విచారణకు సైతం సాయిరెడ్డి హాజరయ్యారు. తాజాగా ఇచ్చిన నోటీసుల్లో 506, 384, 420, 109, 467, 120 రెడ్ విత్ 34 ఐపీసీ సెక్షన్లను సీఐడీ అధికారులు ప్రస్తావించారు. మాజీ ఎంపీ సాయిరెడ్డికి సీఐడీ ఎస్పీ నోటీసులు అందించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ కేసులో విక్రాంత్ రెడ్డికి ఊరట లభించింది. ముందస్తు బెయిల్ మంజూరు చేసింది ఏపీ హైకోర్టు. అయితే సీఐడీ ఎలాంటి ప్రశ్నలు వేస్తుందన్న ఆసక్తి నెలకొంది. ఇప్పటికే ఈడీ ఎదుట ఆయన హాజరైన నేపథ్యంలో సీఐడీ ఎలాంటి విచారణ చేపడుతుందనేది చూడాలి. అయితే వైసీపీ నుంచి ఇప్పటికే వైదొలిగారు విజయసాయిరెడ్డి. తన ఎంపీ పదవికి కూడా రాజీనామా చేసి.. రాజకీయ సన్యాసంలో ఉన్నారు. ఇప్పుడు కేసులు కోర్టులు అంటూ ఆయన తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. విజయసాయిరెడ్డి ఇప్పటివరకు ఈ కేసు విషయంలో కోర్టుకు వెళ్లలేదు. అయితే ఆయన ముందస్తు బెయిల్ దాఖలు చేస్తారా

# ఐసెట్ 2025 నోటిఫికేషన్ విడుదల

మొదటిపేజీ తరువాయి

ఎడ్యుకేషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ఏడాదికి ఐసెట్ 2025 ప్రవేశ పరీక్ష విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్సిటీ నిర్వహిస్తోంది. అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్‌లైన్ దరఖాస్తులు మార్చి 13 నుంచి ప్రారంభమవుతాయి. ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఏప్రిల్ 9, 2025వ తేదీ వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తారు. ఇక ఐసెట్ ప్రవేశ పరీక్ష మే 7వ తేదీన నిర్వహిస్తారు. రిజిస్ట్రేషన్ సమయంలో జనరల్ అభ్యర్థులు రూ.650, ఓబీసీ అభ్యర్థులు రూ.600, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.550 చొప్పున దరఖాస్తు ఫీజు చెల్లించవల్సి ఉంటుంది. కాగా ఐసెట్ పరీక్షలు ఆన్‌లైన్ విధానంలో నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. మే 7వ తేదీన మొత్తం రెండు షిఫ్టులలో ఈ పరీక్ష ఉంటుంది. ఆయా రోజుల్లో ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు మొదటి షిఫ్ట్, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు సెకండ్ షిఫ్ట్ పరీక్ష ఉంటుంది. విద్యార్హతలు, ఆలస్య రుసుముతో దరఖాస్తులు చెల్లించవల్సిన గడువు తేదీలు, సిలబస్ వంటి ఇతర పూర్తి సమాచారం వివరణాత్మక నోటిఫికేషన్ విడులైన తర్వాత చెక్ చేసుకోవచ్చు.

# కేసీఆర్ జీతం నిలిపివేయండి

మొదటిపేజీ తరువాయి

చేశారు. గత 14 నెలల నుంచి ఆయనకు ఇచ్చిన పదవిని సరిగ్గా నిర్వర్తించడం లేదని, ఇచ్చిన బాధ్యతను నెరవేర్చడంలో కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారని.. అందువల్ల ఇన్ని రోజులుగా ఆయనకు ఇచ్చిన జీతాలను రికవరీ చేయాలని హస్తం నేతలు లేఖలో కోరారు. ప్రజల సొమ్మును కేసీఆర్ జీతంగా వాడుకుంటున్న నేపథ్యంలో వేతనాన్ని నిలిపివేయాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు.

# నా బిడ్డ భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని నేను మీడియా ముందుకు రావట్లేదు



మొదటిపేజీ తరువాయి

మీడియా ముందుకు రావట్లేదని, దయచేసి మమ్మల్ని అర్థం చేసుకో వాలని కోరారు. 2018లో సంచ లనం సృష్టించిన ప్రణయ్ పరువు హత్య కేసులో నల్గొండ ఎస్సీ ఎస్టీ కోర్టు ఏ2కు ఉరిశిక్ష, మిగిలిన ఆరుగురికి యావజ్జీవ కారాగార శిక్ష విధించిన విషయం తెలిసి ందే. నేరస్థులకు శిక్ష పడటంతో ప్రణయ్ కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. అయితే తీర్పు వచ్చిన తర్వాత ప్రణయ్ భార్య అమృత్ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు కూడా ఫోన్ చేశారు. ప్రణయ్ హత్య జరిగిన సమయంలో రంగనాత్ నల్గొండ ఎస్పీగా ఉన్నారు. ఆ కేసును ఆయన డీల్ చేశారు. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా, కేసు విషయంలో పలు రకాల కన్ఫ్యూజన్స్ క్రియేట్ అయినా ఎక్కడా కూడా ఆయన వెనకడుగు వేయ లేదు. తప్పు చేసిన వారికి శిక్ష పడాలనే పట్టుదలతో ఎంతో నిజాయితీ వ్యవహరించారు. దీంతో తన భర్త మరణానికి న్యాయం చేసినందుకు అమృత, రంగానాథ్‌కు ధన్యవా

# తమిళం రాయడం, చదవడం తెలియాల్సిందే

మొదటిపేజీ తరువాయి

విధుల నుంచి తొలగించారని, ప్రస్తుతం తాను టీఎన్‌పీఎస్సీ నిర్వహించిన భాషా పరీక్ష పాసైనందున తనను మళ్లీ ఉద్యోగంలో చేర్చుకునేలా ఉత్తర్వులివ్వాలని కోరుతూ తేనికి చెందిన జయకుమార్ హైకోర్టును ఆశ్రయించగా.. సింగిల్ జడ్జి అతడికి అనుకూలంగా తీర్పునిచ్చారు.

దీనిని సవాల్ చేస్తూ విద్యుత్ బోర్డు ద్విసభ్య ధర్మాసనం ముందు అప్పీలు చేసింది. న్యాయమూర్తులు జస్టిస్ జయచంద్రన్, జస్టిస్ పూర్ణిమతో కూడిన ధర్మాసనం ఆ అప్పీలుపై విచారణ జరిపింది. జయకుమార్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. పిటిషనర్ తండ్రి నౌకాదళాధికారి కావడంతో వరుస బదిలీలు జరిగేవని, అందువల్ల అతను సీబీఎస్ఈ సిలబస్ చదవాల్సి రావడంతో తమిళం నేర్చుకోలేకపోయాడన్నారు. ప్రస్తుతం తమిళ భాషా పరీక్షలో ఉత్తీర్ణుడయ్యాడని, అందువల్ల అతడ్ని విధుల్లోకి తీసుకోవాలని అభ్యర్థించారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. తమిళనాడు ప్రభుత్వ ఉద్యోగంలో చేరాలంటే తమిళంలో మాట్లాడడం, రాయడం తెలిసి ఉండాల్సిందేనని స్పష్టం చేసింది. తమిళనాడులోని ప్రభుత్వ ఉద్యోగులకు తమిళం తెలియకపోతే ఎలా? అతను రోజువారీ విధులు ఎలా నిర్వహించగలడని ప్రశ్నించింది. ఏ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులైనా ఆ రాష్ట్ర భాష తెలిసి ఉండాలని అభిప్రాయపడింది. లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే భాషా పరీక్షలో నిర్దేశిత వ్యవధిలో ఉత్తీర్ణులై ఉండాలని పేర్కొంది. రాష్ట్ర అధికార భాష తెలియకుండా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎలా ఆశపడతారని ప్రశ్నిస్తూ.. సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును నిలుపుదల చేసింది. తదుపరి విచారణ వాయిదా వేసింది.

# భారత్‌లోకి అక్రమంగా చొరబడితే 7 ఏళ్ల జైలు శిక్ష..

మొదటిపేజీ తరువాయి



పాస్‌పోర్టులు, వీసాలు పొందితే చర్యలు తీసుకోవచ్చు. ఈ మేరకు ఇమ్మిగ్రేషన్ అధికారులకు మరిన్నిఅధికారాలు అప్పగిస్తూ బిల్లును రూపొందించారు. తాజా బిల్లు ప్రకారం వారెంట్ లేకుండానే అరెస్ట్ చేసే అధికారం ఇమ్మిగ్రేషన్ అధికారులకు సంక్రమించనున్నాయి. భారత్‌లో ఇప్పటికీ బ్రిటీష్ కాలం నాటి ఇమ్మిగ్రేషన్ చట్టాలనే ప్రభుత్వాలు అమలు పరుస్తూ వస్తున్నాయి. వాటిలోని లోపాలు దేశ భద్రతకు ముప్పుగా వాటిల్లుతున్నాయి. గత కొన్నాళ్లుగా దేశంలోకి అక్రమ వలసలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. జార?ండ్, వెస్ట్ బెంగాల్ వంటి రాష్ట్రాల్లోకి బంగ్లాదేశీయులు అక్రమంగా చొరబడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించడమే లక్ష్యంగా కేంద్రం 'ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు 2025'ను సభలో ప్రవేశపెట్టింది. ఇప్పటికే ఆ బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర కూడా వేసింది. ఇప్పటికే ఉన్న వలసవాద చట్టాల స్థానంలో 'ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు, 2025'ను తీసుకొచ్చింది ప్రభుత్వం. పాస్‌పోర్ట్ (ఎంట్రీ ఇన్‌టూ ఇండియా) యాక్ట్, 1920బీ రిజిస్ట్రేషన్ ఆఫ్ ఫారినర్స్ యాక్ట్, 1939బీ ఫారినర్స్ యాక్ట్, 1946బీ ది ఇమ్మిగ్రేషన్ (క్యారియర్స్ లయబిలిటీ) యాక్ట్, 2000 వంటి చట్టాలు అమల్లో ఉన్నాయి. వీటిని స్వాతంత్ర్యానికి ముందు అమల్లోకి తెచ్చారు. ప్రపంచ యుద్ధాలు, అప్పటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వీటిని రూపొందించారు. వీటిలోని నిబంధనలు ఒకదానికి ఒకటి విరుద్ధంగా ఉన్నాయి. దీంతో చట్టపరంగా అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే లోపాలను సవరించి ఇప్పటికే ఉన్న చట్టాల స్థానంలో ఒక సమగ్రమైన కొత్త చట్టాన్ని ప్రభుత్వం రూపొందించింది.

# యువత కోసం రాజీవ్ యువ వికాసం

మొదటిపేజీ తరువాయి

నిర్ణయాన్ని వెల్లడించారు. 5 లక్షల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఈ సంవత్సరం స్వయం ఉపాధి పథకం అందించడానికి ఈ నెల 15న నోటిఫికేషన్ విడుదల చేస్తామని వెల్లడించారు. స్వయం ఉపాధి పథకం కొరకు ఆన్ లైన్ లో ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు దరఖాస్తుల పరిశీలన, లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 02న స్వయం ఉపాధి పథకాలకు ఎంపికైన లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేస్తామని వివరించారు. లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి తగిన మార్గదర్శకాలను అధికారులు రూపొందిస్తున్నారని చెప్పారు. సామాజిక స్పృహ కలిగిన ప్రజా ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల యువతకు స్వయం ఉపాధి పథకాలు అందించడం సామాజిక బాధ్యతగా తీసుకున్నదన్నారు. చాకలి ఐలమ్మ యూనివర్సిటీకి 540 కోట్లు వీరవనిత చాకలి ఐలమ్మ యూనివర్సిటీ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం 540 కోట్ల రూపాయలు కేటాయించిందని ఉపముఖ్యమంత్రి వెల్లడించారు. దేశంలోనే ఉత్తమ యూనివర్సిటీగా తీర్చిదిద్దడానికి అద్భుతమైన నిర్మాణాలు చేయడానికి ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ డిజైన్ చేసిందని ఈ సందర్భంగా తెలిపారు. యూనివర్సిటీలో ఉన్న హెరిటేజ్ భవనాలను పునరుద్ధరణ చేస్తామన్నారు. యూనివర్సిటీ ప్రధాన ద్వారం మూసి రివర్ ను ఆనుకొని ఉందని మూసి పునర్జీవం అయిన తర్వాత యూనివర్సిటీ ప్రధాన ద్వారా అన్ని తిరిగి ప్రారంభిస్తామని తెలిపారు. యూనివర్సిటీ ప్రాంగణంలో ఉన్న వారసత్వ కట్టడాల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం 15.5 కోట్లు, అదేవిధంగా నూతన భవన నిర్మాణాలకు తక్షణమే 100 కోట్లు విడుదల చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారుహెరిటేజ్ భవనాలు, పునరుద్ధరణ ప్రణాళికలను అధికారులతో కలిసి డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క స్వయంగా పరిశీలించారు. సమావేశం లో స్పెషల్ సీఎస్ రామకృష్ణా రావు, కమిషనర్ హరీష్, ఐలమ్మ యూనివర్సిటీ వీసీ సూర్య ధనుజయ తదితరులు పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వం అంగన్వాడీలకు అన్యాయం చేస్తోంది

మొదటిపేజీ తరువాయి

అణిచివేయడం కూటమి ప్రభుత్వ నియంత చేష్టలకు పరాకాష్ట అని అన్నారు. అంగన్‌వాడీల డిమాండ్లు పూర్తిగా న్యాయబద్ధమైనవని.. వెంటనే వారిని పిలిచి ప్రభుత్వం చర్చలు జరపాలని షర్మిల డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలకు నెలకు గౌరవ వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, తక్షణం గ్రాట్యూటి చెల్లింపు హామీని అమలు చేయాలని, మినీ అంగన్‌వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా పరిగణించాలని, హెల్పర్ల పదోన్నతిపై నిర్దిష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని.. విధి నిర్వహణలో అంగన్‌వాడీలు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగంతో పాటు మట్టి ఖర్చుల కింద రూ. 20 వేలు ఇవ్వాలన్నారు. వీటితో పాటు ఇతర 12 డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని, ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లోనే దీనిపై ప్రకటన చేయాలని.. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్

# మరో ఎదురుదెబ్బ!

మొదటిపేజీ తరువాయి

కేజ్రీవాల్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరుతూ దాఖలైన రౌస్ అవెన్యూ కోర్టు అనుమతించింది. 2019 లో దాఖలైన పిటిషన్ ను విచారించిన కోర్టు, ఆ పిటిషన్ ను స్వీకరించి, మార్చి 18 వరకు కేజ్రీవాల్ పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని పోలీసులను ఆదేశించింది. ఢిల్లీలోని వివిధ ప్రదేశాలలో పెద్ద హోర్డింగ్‌లు ఏర్పాటు చేయడం ద్వారా కేజ్రీవాల్, ఆప్ మాజీ ఎమ్మెల్యే గులాబ్ సింగ్, ద్వారక మాజీ కౌన్సిలర్ నితికా శర్మ ఉద్దేశపూర్వకంగా ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారని ఫిర్యాదులో ఆరోపించారు. వారందరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఫిర్యాదులో డిమాండ్ చేశారు. దీనిపై ఇప్పుడు కోర్టు ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని పోలీసులను ఆదేశించింది. ఇప్పటికే ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కేజ్రీవాల్ జైలు జీవితం గడిపిన విషయం తెలిసిందే. మరి ఈ కేసులో ఆయన ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటారో చూడాలి.

# వారంలోగా ఇళ్ల ప్రక్రియ పూర్తి

మొదటిపేజీ తరువాయి

సరిపోతుందని ఆయన విమర్శించారు. వడ్డీ కడుతూనే రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు మంత్రి పొంగులేటి. ఓర్వలేకనే తమపై విమర్శలు చేస్తున్నారని పొంగులేటి ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి వారం రోజుల్లో పనులు మొదలు పెడతామని తెలిపారు. లబ్ధిదారుల జాబితాలో పేర్లు రాని వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఒక నిరంతర ప్రక్రియ అని మంత్రి పొంగులేటి తెలిపారు. ఇందులో భాగంగా మళ్లీ విడతలో అధికారులు నిజమైన లబ్ధిదారులను గుర్తించి ఎంపిక చేస్తారని తెలిపారు.

# త్రిభాష విధానం అమలు

మొదటిపేజీ తరువాయి

శైలిలో స్పందించారు. స్పందిస్తున్నారు కూడా. దీంతో కేంద్రం వర్సెస్ తమిళనాడు రాష్ట్రం అన్నట్లుగా పరిస్థితి మారింది. అలాంటి వేళ.. ఆంధ్రప్రదేశ్ విద్యా, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేష్ స్పందించారు. మంగళవారం అమరావతిలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. మాతృభాష అంశంపై పొరుగు రాష్ట్రాలు అనవసర రాజకీయం చేస్తున్నాయని పేర్కొన్నారు. మాతృభాషను కాపాడుకోవాలని ఆయన స్పష్టం చేశారు. కానీ కావాలని కొందరు దీనిని రాజకీయం చేస్తున్నారని విమర్శించారు.

హైదరాబాద్
తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# రాశి ఫలితాలు



మేషం : కుటుంబ పెద్దల ఆరోగ్య విషయంలో వైద్య సంప్రదింపులకు చేయవలసి వస్తుంది. దైవ సేవా కార్యక్రమాలలో కుటుంబ సభ్యులతో పాల్గొంటారు. దూరప్రయాణ సూచనలు ఉన్నవి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. వృత్తి ఉద్యోగాలు కొంత మందకొడిగా సాగుతాయి.

వృషభం : దూర ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. చేపట్టిన పనులు సకాలంలో పూర్తి కావు. ఇంటా బయట కొందరి ప్రవర్తన కొంత చికాకు కలిగిస్తుంది. ఆర్ధిక వ్యవహారాలు నిరుత్సాహపరుస్తాయి. ఆరోగ్య విషయంలో అశ్రద్ధ చేయటం మంచిది కాదు. వృత్తి ఉద్యోగాలలో అధికారులతో జాగ్రత్తగా వ్యవహరించాలి.

మిధునం : బంధు మిత్రులు ఆగమనం ఆనందం కలిగిస్తుంది. వృత్తి ఉద్యోగాలలో అనుకూల వాతావరణం ఉంటుంది. కొత్త విషయాలపై ఆసక్తి పెరుగుతుంది. ఆదాయ మార్గాలు పెరుగుతాయి. స్త్రీ సంబంధ వ్యవహారాలలో అప్రమత్తంగా వ్యవహరించాలి. వ్యాపారస్తులకు అధికారులతో చిన్నపాటి వివాదాలు కలగుతాయి.

కర్కాటకం : కుటుంబ వాతావరణం ప్రశాంతంగా ఉంటుంది. పాత బాకీలు వసూలు అవుతాయి. వృత్తి ఉద్యోగాల్లో మీ పనితీరుతో అందరిని ఆకట్టుకొంటారు. వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. శత్రువులు కూడా మిత్రులుగా మారి సహాయపడతారు. సమాజంలోకి కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి.

సింహం : వ్యాపారాలలో నూతన పెట్టుబడుల విషయంలో పునరాలోచన చేయటం మంచిది. ముఖ్యమైన పనులలో తొందరపాటు మంచిది కాదు. నిరుద్యోగులకు కొంత అనుకూలత వాతావరణం ఉంటుంది. దైవ సేవా కార్యక్రమాలకు ధనవ్యయం చేస్తారు. చిన్ననాటి మిత్రులతో విందు వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

కన్య : దైవ సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఇంటా బయట పని ఒత్తిడి అధికమై సమయానికి నిద్రహారాలు ఉండవు. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఇతరులకు ధనపరంగా మాట ఇచ్చే విషయంలో కొంత ఆలోచించి ముందుకు సాగడం మంచిది. విద్యార్థులు పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు.

తుల : వ్యాపార వ్యవహారాలు కొంత నిదానంగా సాగుతాయి. వృత్తి ఉద్యోగాలలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలి. నూతన కార్యక్రమాలు ప్రారంభించకపోవడం మంచిది. జీవిత భాగస్వామితో అకారణంగా మాటపట్టింపులు ఉంటాయి. సోదరులతో స్వల్ప వివాదాలు ఉంటాయి. ఇంటా బయట మీ మాటకు విలువ తగ్గుతుంది.

వృశ్చికం : నిరుద్యోగ ప్రయత్నాలు మందకొడిగా సాగుతాయి. ఆర్థిక పరిస్థితి గందరగోళంగా ఉంటుంది. దైవ చింతన పెరుగుతుంది. వృత్తి ఉద్యోగాలలో అధికారులతో చర్చలు అనుకులించవు. వృధా ఖర్చులు విషయంలో కొంత జాగ్రత్తగా వ్యవహరించాలి. నేత్ర సంబంధిత అనారోగ్య సమస్యలు బాధిస్తాయి.

ధనస్సు : వృత్తి ఉద్యోగాలలో పదోన్నతులు పెరుగుతాయి. కుటుంబ సభ్యుల నుండి ఆశించిన ధన సహాయం అందుతుంది. వ్యాపారాలు విస్తరించి నూతన లాభాలు అందుకుంటారు. నిరుద్యోగులకు అధికారుల అండదండలతో నూతన అవకాశాలు పొందుతారు. దూర ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

మకరం : నూతన ఋణ ప్రయత్నాలు చెయ్యకపోవడం మంచిది. వృత్తి ఉద్యోగాలలో అధికారులతో ఊహించని సమస్యలు కలుగుతాయి. దూర ప్రయాణాలు వాయిదా పడతాయి. దైవ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. ధన పరంగా ఒడిదుడుకులు అదికమౌతాయి. దీర్ఘకాలిక రుణాలు ఒత్తిడి కొంత పెరుగుతుంది.

కుంభం : ప్రముఖుల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. మిత్రుల నుండి ఆశించిన ధన సహాయం పొందుతారు. వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. చేపట్టిన పనులు సకాలంలో పూర్తవుతాయి. కుటుంబ సమస్యలు రాజీ చేసుకుంటారు. ఉద్యోగమున ఆశించిన మార్పులు ఉంటాయి.

మీనం : ఉద్యోగమున సహెూద్యోగులతో వివాదాలకు వెళ్ళకపోవడం మంచిది. వ్యాపారాల్లో నూతన విధానాలు అమలుచేస్తారు. ఆర్ధిక పరిస్థితి కొంత మెరుగుపడుతుంది. నిరుద్యోగులకు లభించిన అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి. దూర ప్రయాణాలలో తొందరపాటు మంచిది.

# జనగామ అమ్మ ఫౌండేషన్



తొలిఅడుగు,జనగామ, మార్చి 11 : మంగళవారం పన్నీరు రాధిక ప్రసాద్ మానవత్వంతో జనగామ పట్టణంలోని రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో ఒక బస్తా వాటర్ మిలన్ అందించారు. ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన అమ్మ ఫౌండేషన్ ప్రతినిధి బింగి నరసింహులు లకన్ సింగ్ ను అభినందించిన అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో పన్నీరు రాధిక ప్రసాద్ మహా అన్నదాన కార్యక్రమాలు బియ్యం పండ్లు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకుంటున్నారు.

# బాణాపురం బైపాస్ రోడ్డు పై అండర్ పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలి

- 46వ రోజుకు చేరిన సిపిఎం రిలే నిరాహార దీక్షలు
- అండర్పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలిలి
- తాంద్ర సునీత మహిళా సంఘం నాయకురాలు



తొలిఅడుగు, జనగామ, మార్చి 11 : జనగామ పట్టణంలోని హైదరాబాద్ ఎన్హెచ్ బైపాస్ రోడ్డు మీద అండర్పాస్ బ్రిడ్జిని తప్పనిసరి వెంటనే నిర్మించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహ దీక్షలు మంగళవారం 46వ రోజు మహిళా సంఘం పట్టణ నాయకురాలు వేముల మౌనిక దండ వేసి నిరాహార దీక్షలు ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ స్పందించి అండర్పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేసి ప్రజల కష్టాలను తీర్చాలని అన్నారు. ప్రభుత్వం మరియు అధికారులు పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని అన్నారు ఇప్పటికైనా ఎంపీ మరియు అధికారులు స్పందించి అండర్ పాస్ బ్రిడ్జి తక్షణమే ఇవ్వాలి ఈ న్యాయమైన దీక్షలకు జనగామ జిల్లా కల్లుగీత కార్మిక సంఘం అండగా ఉంటుందని అన్నారు. ఇక్కడున్న మహిళలందరినీ ప్రజలను చైతన్యం చేసి జిల్లా వ్యాప్తంగా పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు ఇక్కడ మొత్తం మహిళలు ఉదయం లేచి మున్సిపల్ లో హెూటల్లో పని చేసుకుని రాత్రి పూట ఇంటికి కాలునడకన వస్తుంటారు కాబట్టి వారి న్యాయమైన కోరికను అండర్పాస్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇక్కడ ఉండే ప్రజలు దళితులు మైనార్టీలు మహిళలు రోజువారిగా పని చేసుకుంటూ జీవనం కొనసాగే వారు కాబట్టి వారు పనికి వెళ్తూ వస్తూ ఉన్న సమయంలో అనేకమైన ప్రమాదాలకు గురికాకుండా ఉండడం కోసం అండర్పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని వారు అన్నారు లేకపోతే వీరు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు ప్రజానాట్యమండలి కళాకారుల సంగం నుండి జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలకు శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ వెంటనే ప్రభుత్వ కలెక్టర్ స్పందించి అండర్పాస్ బ్రిడ్జి నిర్మాణం కొరకు సాంక్షన్ చేయించాలని వారు అన్నారు. ప్రజల పక్షన నిలబడి అండర్ పాస్ బ్రిడ్జిని సాంక్షన్ చేయించాలని అన్నారు. ప్రజా సమస్యలు అండర్పాస్ బ్రిడ్జి నీ నిర్మించాలని వారు అన్నారు . అండర్పాస్ బ్రిడ్జి నిర్మించకపోతే కాలనీ ప్రజలకు గ్రామాల ప్రజలకు తీవ్రమైన నష్టం జరిగేటటువంటి ప్రమాదం ఉంది. ఇట్టి విషయం ఇప్పటికే ఉన్నత అధికారుల దృష్టికి రాజకీయ పార్టీల దృష్టికి తీసుకుపోవడం జరిగింది ఈక్కడ అండర్ పాస్ గురించి నిర్మాణం కోసం అన్ని పార్టీలను కలుపుకొని ఇక్కడ పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తాం ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రజల యొక్క విజ్ఞప్తి గుర్తించుకొని ప్రజల యొక్క బాధలను జిల్లా కలెక్టర్ స్పందించి ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నిర్మాణం చేయాలి ఏదైనా అభివృద్ధి జరిగిందని ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలి తప్ప ప్రజలకు నష్టం చేసే విధంగా అభివృద్ధి కాదు అని అన్నారు ఈ రిలే నిరాహార దీక్ష తోటి ప్రభుత్వాలు స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు కు రూపకల్పన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బూడిది ప్రశాంత్

దీక్షలు కూర్చున్నవారు

శాఖ కార్యదర్శి బోట్ల ఎలేంద్ర గుండె శాలిని జేరిపోతుల యాకస్వామి గుంటుపల్లి సబిత ముమ్మాడి రమా ఎండి షాహిని ఎండి అద్నాన్ బిచ్చల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారం ఆదర్శ పాఠశాల అప్లికేషన్ తేది మార్చ్ 20 వరకు పొడిగింపు

తొలి అడుగు, ధర్మారం, మార్చి 11 : ధర్మారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 6 వ తరగతి కొరకు మరియు మిగిలి ఉన్న 7 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు గల పాఠశాల ప్రవేశాలకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ హైదరాబాద్ వారు విద్యార్థుల కోసం అప్లయ్ చేసుకోవటానికి చివరి అవకాశంగా అప్లయ్ తేదీ పెంచటం మరియు పరీక్ష తేదీ ని మార్చటం జరిగిందిఅని ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ఈరవేణి గారు తెలిపారు. ధర్మారం ఆదర్శ పాఠశాల ప్రవేశం కోసం గవర్నమెంట్ వెబ్ సైట్ ద్వారా అర్హత గల ధర్మారం మండల విద్యార్థిని విద్యార్థులు అప్లయ్ చేసుకోవాలని, విద్యార్థుల సర్వతతోకాభివృద్ధి కి తోడ్పడే ఎన్నో కార్యక్రమాలతో విద్యార్థుల భవిష్యత్తు ను మార్గనిర్దేశం చేసే ధర్మారం ఆదర్శ పాఠశాల ప్రవేశం కోసం మారిన తేదీల ప్రకారం మార్చి 20తేదీ వరకు ఆన్లైన్ లో అప్లయ్ చేసుకోవాలని, అన్ని తరగతులకు ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 20వ తేదీన ఆదివారం రోజున ఉంటుందని. కొత్త తేదీలకు అనుకూలంగా విద్యార్థులు మరియు తల్లితండ్రులు సిద్ధంగా ఉండాలని ధర్మారం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ఈరవేణి గారు తెలిపారు.

# ఘనంగా శ్రీ జగదంబ అమ్మవారి ఊరేగింపు

తొలి అడుగు, జీలుగుమిల్లి, మార్చి 11 :మండల కేంద్రం జీలుగుమిల్లిలో కొలువై ఉన్నా శ్రీ జగదాంబ అమ్మవారి68 వ వార్షికోత్సవ లు సందర్భంగా మంగళవారం అమ్మవారి ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో శక్తి వేషాలతో గరగ నృత్యాలతో బాణాసంచ లతో అమ్మవారి ఊరేగింపు గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో జగదాంబ ఆలయ కమిటీ చైర్మన్ సి(రి వెంకటేశ్వరావు. గద్దె సుబ్రమణ్యం. కొత్తపల్లి శ్రీను. బోల గాని అఖిల్. కోలా మధు. ఉలవల శివ. తదితరులు పాల్గొన్నారు.



# చలో పిఠాపురం సభకు వేలాదిగా తరలి రావాలి




తొలిఅడుగయ, జీలుగుమిల్లి, మార్చి 11 : ఈనెల 14వ తేదీ పిఠాపురంలో జరగనున్న జనసేన ఆవిర్భావ వేలాదిమంది తరలిరావాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు జన సైనికులకు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని బర్రింకలపాడు ఆయన క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ ఈనెల 14 జరగనున్న ఆవిర్భావ సభకు రాష్ట్రవ్యాప్తంగా కాకుండా దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున జనసైనికులు తరలివస్తున్నారని అన్నారు. పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి అయ్యాక పెద్ద ఎత్తున కేంద్రం నుండి నిధులు రాబట్టి పాడైపోయిన అన్ని గ్రామీణ రహదారులను తారు రోడ్లు గా మారుస్తున్నారని అన్నారు. జనసేన పార్టీ నిరుపేదల కోసం, వారి అభివృద్ధి కోసం పనిచేసే ఏకైక పార్టీ అన్నారు. ప్రజలంతా పవన్ కళ్యాణ్ పరిపాలన విధానాన్ని చూసి హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ ఆవిర్భావ సభకు చింతలపూడి, గోపాలపురం, పోలవరం నియోజకవర్గాల నుండి 10000 పైచిలుకు జనసైనికులు తరలివస్తున్నారని అన్నారు. వీరి కోసం 300 కార్లు, 25 బస్సులు పిఠాపురం తరలించేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కుక్కునూరు మండల జనసేన పార్టీ అధ్యక్ష ఉపాధ్యక్షులు ములిశెట్టి యుగంధర్, నూకల వినోద్ కుమార్, మండల జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి రాము తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యూచర్ సిటీ పేరుతో ఏర్పాటు చేస్తున్న కార్పొరేషన్ సంస్థలో కొన్ని గ్రామాలకు అన్యాయం

- రంగారెడ్డి జిల్లాలో కలిసిన ఆ నాలుగు మండలాలను కలిపి కార్పొరేషన్ సంస్థ ఏర్పాటు చేయాలి
- సర్కార్ నిర్ణయం మారకపోతే ఎంతటి ఉద్యమానికైనా సిద్ధం
- జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ కు వినతి పత్రం అందిస్తున్న మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్





తొలిఅడుగు, కల్వకుర్తి మార్చి 11: రేవంత్ సర్కార్ అనాలోచిత నిర్ణయాల వల్ల రంగారెడ్డి జిల్లాలో కలిసిన నాలుగు మండలాల ప్రజలకు అన్యాయం జరగబోతుందని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాలోని కందుకూరు, కడ్తాల్, యాచారం, మంచాల, ఆమనగల్లు, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం లలోని రెవెన్యూ గ్రామాలను తీసుకొని ఫ్యూచర్ సిటీ కొరకు కార్పొరేషన్ సంస్థను ఏర్పాటు చేయడానికి సిద్ధమవుతుందని ఆయన అన్నారు. ఆనాడు ఉమ్మడి పాలమూరు జిల్లాలలోని నాలుగు మండలాలు అయినా ఆమనగల్లు, కడ్తాల్, మాడుగుల, తలకొండపల్లి రంగారెడ్డి జిల్లాలో కలవడం జరిగిందని తెలిపారు. కానీ ప్రస్తుతం ఆ నాలుగు మండలాలను తీసుకొని ఫ్యూచర్ సిటీ కార్పొరేషన్ సంస్థ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ , వినతి పత్రాన్ని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ ను మైసిగండిలో స్థానిక నాయకులతో కలిసి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సమస్య పైన ఎస్టీ కమిషన్ జోక్యం చేసుకోవాలని సూచించారు. ఒకవేళ తమ డిమాండ్ నెరవేరకపోతే ఎంతటి ఉద్యమానికైనా వెనకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మాజీ జెడ్పిటిసి అనురాధ పత్య నాయక్ మాజీ సర్పంచులు లక్ష్మీ నరసింహారెడ్డి యాదయ్య తులసి రామ్ నాయక్ శ్వేతాబునాథ్ హరిచంద్ నాయక్ లోకేష్ నాయక్ భారతమ్మ నరసింహ గౌడ్ మాజీ ఎంపిటిసిలు సువాలి పంతు సరితా పంతు ప్రియా రమేష్ సాయిలు గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ రైతు సమితి అధ్యక్షులు నరసింహ మాజీ ఉపసర్పంచ్ శారదా పాండు నాయకులు బాబా రామచంద్రయ్య సిహెచ్ మహేష్ శ్రీకాంత్ జంగయ్య పాండు శ్రీను గోపాల్ జైపాల్ పాండు రవి వినోద్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# హత్నూర తాసిల్దార్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ ప్రెస్ మీట్ నిర్వహించారు మట్టి ఇసుక ప్రభుత్వ భూములు కబ్జా చెరువు శిఖం కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవు తహసిల్దార్ పర్వీన్ షేక్

తొలిఅడుగు, హత్నూర, మార్చి 11 : హత్నూర మండలం మండల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఫర్విన్ షేక్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ కోసం అప్లికేషన్ చేసిన వారు 912 మంది ఉన్నారని, వీటిలో ఈరోజు వరకు 784 మంది ఫీల్డ్ ఎంక్వయిరీ చేసి ఆమోదించబడినవి ఉన్నాయని ఆమె తెలిపారు. ఈ ఫీల్డ్ ఎంక్వైరీలో, ఎంపీడీవో, రెవెన్యూ ఇన్స్పెక్టర్, ఏఈలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారని తెలిపారు. ఈ ఎల్ఆర్ఎస్ లో రాయితీ 25%శాతంతో ఈనెల 31 తేదీ చివరగా ప్రభుత్వం గడువు విధించిందని ఆమె తెలిపారు. ఈ అప్లికేషన్లలో 17 మంది మాత్రమే ఫీజు చెల్లించారని, మిగతావారు ఫీజు చెల్లించలేదని ఈనెల ఆఖరి వరకు ఫీజు చెల్లించి ఎల్ఆర్ఎస్ ను ఉపయోగించుకోవాలని ఆమె అప్లికేషన్ దారులకు తెలియజేశారు. అలాగే అప్లికేషన్ దారులకు ఆమోదించినట్టు మెసేజ్ కూడా పంపామని అయినా కూడా ఎల్లారస్ ను ఉపయోగించుకోకుండా చాలామంది సద్వినియోగం చేసుకోలేకపోతున్నారని, ఈ విషయాన్ని గమనించి ఈనెల 31 ఆఖరి తేదీ ఉంది కావున ఈ ఎల్ఆర్ఎస్ను ఉపయోగించుకోవాల్సిందిగా ఆమె కోరారు. ఈ ఎల్ఆర్ఎస్ కోసం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హెల్ప్ సెంటర్ ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సదవకాశాన్ని ప్రజలు గమనించి ఉపయోగించుకోవాల్సిందిగా ఈ సందర్భంగా ఆమె మీడియా ముఖంగా తెలిపారు. అలాగే మండలంలో జరుగుతున్న మట్టి మాఫియా, ఇసుక మాఫియా, ప్రభుత్వ భూముల కబ్జాలు, శిఖం భూములు కానీ కబ్జా చేస్తే వారిపై చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆమె హెచ్చరించారు.



# మళ్లీ పెరిగిన బంగారం ధరలు..

తొలిఅడుగు, : బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. కనీవినీ ఎరుగని విధంగా రేట్లు దూసుకెళ్తున్నాయి.. అంతర్జాతీయ మార్కెట్‌లో పసిడి కొత్త రికార్డులు సృష్టిస్తోంది. గత ఏడాదికాలంలో దేశీయంగా గోల్డ్ ధర 38 శాతం పెరిగినట్లు బులియన్ మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు.. అయితే.. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. ఎప్పటికప్పుడు బంగారం, వెండి ధరల్లో మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి. బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. కనీవినీ ఎరుగని విధంగా రేట్లు దూసుకెళ్తున్నాయి.. అంతర్జాతీయ మార్కెట్‌లో పసిడి కొత్త రికార్డులు సృష్టిస్తోంది. గత ఏడాదికాలంలో దేశీయంగా గోల్డ్ ధర 38 శాతం పెరిగినట్లు బులియన్ మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు.. అయితే.. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. ఎప్పటికప్పుడు బంగారం, వెండి ధరల్లో మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి.. కొన్నిసార్లు ధర పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతూ ఉంటుంది.. తాజాగా గోల్డ్ ధర స్వల్పంగా పెరగగా.. సిల్వర్ ధర తగ్గింది. మంగళవారం (11 మార్చి 2025) ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.80,510, 24 క్యారెట్ల పదిగ్రాముల గోల్డ్ ధర రూ.87,830 గా ఉంది. వెండి కిలో ధర రూ.98,900 గా ఉంది. కాగా.. దేశీయంగా బంగారం 10 గ్రాములపై రూ.10 మేర ధర పెరగగా.. వెండి కిలోపై రూ.100 మేర ధర తగ్గింది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.80,510, 24 క్యారెట్ల ధర రూ.87,830 గా ఉంది.విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.80,510, 24 క్యారెట్ల ధర రూ.87,830 గా ఉంది.ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.80,660, 24 క్యారెట్ల ధర రూ.87,980 గా ఉంది.ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.80,510, 24 క్యారెట్ల ధర రూ.87,830 గా ఉంది.చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.80,510, 24 క్యారెట్ల రేటు రూ.87,830 గా ఉంది.



బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.80,510, 24 క్యారెట్ల ధర రూ.87,830 గా ఉంది.

# సంపాదకీయం

నిజాం వ్యతిరేక పోరాట యోధుడు

మందుముల నరసింగరావు (మార్చి 17, 1896 – మార్చి 12, 1976) నిజాం విమోచన పోరాట యోధుడు, రాజకీయ నాయకుడు, పత్రికా రచయిత, న్యాయవాది, ఆంధ్ర జనసంఘ స్థాపకులు, సంఘ సంస్కర్త, పాలమూరు జిల్లాకు చెందిన సమరయోధుడు మందుముల నరసింగరావు మార్చి 17, 1896 న ప్రస్తుత రంగారెడ్డి జిల్లా చేవెళ్ళలో జన్మించారు. తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన నరసింగరావు న్యాయ శాస్త్రంలో పట్టభద్రులు అయినారు. పర్షియన్ భాషలో కూడా అయన గొప్ప పండితులు, పత్రికా రచయితగా పేరు పొందారు. 1921లో ఆంధ్ర జనసంఘాన్ని స్థాపించిన వారిలో ఒకడు. 1927లో న్యాయవాద వృత్తికి స్వస్తి చెప్పి పత్రికారచన, రాజకియాలు చేపట్టారు. 1927లో రయ్యత్ అనే ఉర్దూ వార్తాపత్రిక స్థాపించి సంపాదక బాధ్యతలు చేపట్టారు. మందుముల, సమర రంగంలో కూడా కీలకపాత్ర వహించి 1937లో ఇందూరు (నిజామాబాదు) లో జరిగిన 6వ ఆంధ్ర మహాసభకు అధ్యక్షత వహించారు. 1938–42 కాలంలో నిజాం లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులుగా ఉన్నారు. 1947లో జాయిన్ ఇండియా ఉద్యమంలో పాల్గొని అరెస్టు అయ్యారు. బాల్య వివాహాల రద్దుకు, వితంతు వివాహాలకు బాగా కృషి చేశారు. 1952లో కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున హైదరాబాదు శాసనసభకు ఎన్నికయ్యారు. 1957–62 కాలంలో రాష్ట్ర మంత్రివర్గంలో పని చేశారు. నిజాం కాలంలోని దుష్పరిపాలనను వర్ణిస్తూ "50 సంవత్సరాల హైదరాబాదు" గ్రంథాన్ని స్వీయజీవిత చరిత్రగా రచించారు. టేకుమాల రంగారావు, మాడపాటి హనుమంత రావు, మిట్ట లక్ష్మీనరసయ్య, ఆదిరాజు వీరభద్రరావు, నడింపల్లి జానకి రామయ్య, బూర్గుల రామకృష్ణా రావు, బోయినపల్లి వెంకట రామారావు, కొమ్మవరపు సుబ్బారావు బూర్గుల నరసింహా రావు, డాక్టర్ పందింటి రామస్వామి నాయుడు తదితరులతో కలిసి 'ఆంధ్ర జనసంఘం'ను స్థాపించారు. హైదరాబాద్ సంస్థాన ఆధునిక చరిత్రలో రావి నారాయణరెడ్డి, ముఖ్దూం మొహియుద్దీన్ వంటివారు అతివాద వర్గం ప్రతినిధులు కాగా, బూర్గుల రామ కృష్ణారావు, మందుముల నరసింగ రావు, మాడపాటి హనుమంత రావు, మాదిరాజు రామకోటీశ్వర రావుతదితరులు మితవాదులు. భువనగిరిలో జరిగిన ఆంధ్రమహా సభలకు వివిధ గ్రామాల నుండి ఎడ్ల బండ్లపై వచ్చిన వారు…రావి నారాయణరెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డి, లక్ష్మీనరసింహారెడ్డి, మందుముల నరసింగరావు, బూర్గుల రామకృష్ణరావు లాంటి ప్రముఖులను ఎడ్ల బండ్ల మీద ఊరేగించారు. ఆయన బాల్య వివాహాల రద్దుకు, వితంతు వివాహాలకు బాగా కృషిచేశారు. 1952లో కల్వకుర్తి నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున హైదరాబాదు శాసనసభకు ఎన్నికయ్యాడు. 1957–62 కాలంలో రాష్ట్ర మంత్రివర్గంలో పనిచేశాడు. నిజాం కాలంలోని దుష్పరిపాలనను వర్ణిస్తూ "50 సంవత్సరాల హైదరాబాదు" గ్రంథాన్ని స్వీయజీవిత చరిత్రగా రచించాడు. యాభై ఏళ్ల హైదరాబాదు నగర సమగ్రచరిత్ర ఈ గ్రంథం. హైదరాబాదు రాజకీయ సామాజిక జీవనంలో ప్రధానపాత్ర పోషించి, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత ప్రజాస్వామ్య ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన మందుముల నరసింగరావు కలం నుండి వెలువడిన రచన. ప్రత్యక్ష సాక్షిగా ఆయన కథనం. మందుముల నరసింగరావు కూతురు అనంతలక్ష్మిని బూర్గుల రామకృష్ణారావు రెండో వివాహం చేసుకున్నారు. సమర యోధుడిగా పేరుపొందిన మందుముల రామచంద్రారావు ఆయన సోదరుడు. మార్చి 12, 1976 న మందుముల మరణించారు.

# దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాలతో ప్రారంభం



తొలిఅడుగు, : దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం నష్టాలతో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల సంకేతాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. అమెరికా టారిఫ్‌ల ప్రకటనలు, ఆ దేశంలో నిరుద్యోగిత పెరగడం లాంటి పరిణామాలతో మదుపర్లు అప్రమత్తతను కొనసాగిస్తున్నారు. దీంతో మార్కెట్ ప్రారంభంలోనే సెన్సెక్స్ 230 పాయింట్లు నష్టపోగా.. నిఫ్టీ 23,350 దిగువన ట్రేడింగ్ మొదలుపెట్టింది. ఉదయం 9 :30 గంటల సమయంలో సెన్సెక్స్ 388 పాయింట్ల నష్టంతో 73,726వద్ద.. నిఫ్టీ 113 పాయింట్లు కుంగి 22,346 వద్ద ఉన్నాయి. సెన్సెక్స్ 30 సూచీలో ఇండస్ఇండ్ బ్యాంక్, ఇన్ఫోసిస్, జొమాటో, ఎంఅండ్ఎం, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా, బజాజ్‌ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ఐసీఐసీఐ బ్యాంక్, సన్‌ఫార్మా, మారుతీ సుజుకీ, నెస్లే ఇండియా, ఐటీసీ, హెచ్‌యూఎల్ షేర్లు మాత్రమే లాభాల్లో కదలాడుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 70 దాలర్ల దిగువన ట్రేడవుతోంది. బంగారం ఔన్సు 2,899.60 దాలర్ల వద్ద కదలాడుతోంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 87.38 వద్ద కొనసాగుతోంది. అమెరికా మార్కెట్లు సోమవారం భారీ నష్టాలతో ముగిశాయి. ఎస్అండ్‌పీ సూచీ 2.69 శాతం, డోజోన్స్ 2.08 శాతం కుంగగా.. నాస్‌డాక్ ఏకంగా 4 శాతం నష్టపోయింది. ఆసియా-పసిఫిక్ మార్కెట్లు నేడు బలహీనంగా ట్రేడవుతున్నాయి. ఆస్ట్రేలియా ఏఎస్ఎక్స్ 0.78 శాతం, జపాన్ నిక్కీ 1.74 శాతం నష్టంతో కదలాడుతుండగా.. షాంఘై, హాంకాంగ్ హాంగ్‌సెంగ్ ఫ్లాట్‌గా ట్రేడవుతున్నాయి. విదేశీ సంస్థాగత మదుపర్లు సోమవారం నికరంగా రూ.485 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించారు. దేశీయ సంస్థాగత మదుపర్లు నికరంగా రూ.264 కోట్ల షేర్లు కొనుగోలు చేశారు. ఇండస్ఇండ్ బ్యాంక్ షేర్లు నేడు ట్రేడింగ్ సెషన్‌లో ఏకంగా 10 శాతం నష్టపోయాయి. బ్యాంక్‌కు చెందిన డెరివేటివ్ పోర్ట్‌ఫోలియోలో అవకతవకలు ఉన్నాయని వార్తలు వస్తున్న నేపథ్యంలో షేర్లు పతనమయ్యాయి. దీనికితోడు ప్రస్తుత సీఈఓ సుమంత్ కత్పలియా పదవీకాలాన్ని మూడేళ్ల కాకుండా, ఒక సంవత్సరం పాటే పొడిగించేందుకు ఆర్‌బీఐ అనుమతించింది. ఈ నిర్ణయం కూడా షేర్లపై ప్రభావం చూపింది

# భారత్‌లో ఏఐ నిపుణులకు భారీ కొరత





తొలిఅడుగు, : ప్రపంచ కృత్రిమ మేధ (ఏఐ) నిపుణుల హబ్‌గా ఎదిగేందుకు భారత్ సిద్ధంగా ఉందని బెయిన్ అండ్ కంపెనీ తాజా నివేదిక పేర్కొంది. కానీ, దేశంలో ఏఐ నిపుణుల కొరత పెరుగుతోందని, ఈ రంగంలో భారత పురోగతికి ఇది అవరోధంగా మారవచ్చని అభిప్రాయపడింది. 2027 నాటికి భారత ఏఐ రంగం 10 లక్షలకు పైగా నిపుణుల కొరతను ఎదుర్కొనవచ్చని అంచనా వేసింది. ఏఐ నిపుణులకు గిరాకీ పెరుగుతున్న నేపథ్యంలో భారత్ తన కార్మిక శక్తికి ఈ నైపుణ్యంలో శిక్షణ అందించాల్సిన తక్షణావసరాన్ని బెయిన్ అండ్ కంపెనీ నివేదిక నొక్కి చెప్పింది. మరో రెండేళ్లలో ఏఐ ఉద్యోగావకాశాలు నిపుణుల లభ్యతతో పోలిస్తే 1.5–2 రెట్ల స్థాయిలో ఉండవచ్చని అంటోంది. ఇది సవాలుతో పాటు అవకాశం కూడా. ప్రస్తుత సాంకేతిక నిపుణులకు ఏఐలో శిక్షణ ఇవ్వడం ద్వారా ఈ లోటును భర్తీ చేసుకోవచ్చని బెయిన్ అండ్ కంపెనీ భారత పార్ట్‌నర్ సైకత్ బెనర్జీ అన్నారు. 2027 నాటికి భారత ఏఐ రంగంలో ఉద్యోగావకాశాలు 23 లక్షలు దాటవచ్చని.. అప్పటికి ఏఐ నిపుణుల లభ్యత మాత్రం 12 లక్షలకు పెరగవచ్చని, ఈ నేపథ్యంలో మరో 10 లక్షల మందికి ఈ ఆధునిక సాంకేతికతలో శిక్షణ ఇప్పించవచ్చని నివేదిక పేర్కొంది. 2019 నుంచే ఏఐ ఉద్యోగావకాశాలు వెల్లువెత్తాయి. ఏటా 21 శాతం పెరుగుతూ వచ్చాయని, ఈ రంగంలో నిపుణులకు పారితోషికం ఏటా 11 శాతం పెరుగుతూ వచ్చింది. అయినప్పటికీ, ఈ రంగంలో నిపుణుల లభ్యత మాత్రం అంతగా పెరగలేదు.

# మార్కెట్లకు ఆఖర్లో నష్టాలు సెన్సెక్స్ 217 పాయింట్ల పతనం



తొలిఅడుగు, : దేశీయ స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. చివరి గంటలో అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొంటాయి. సెన్సెక్స్ 74,475 పాయింట్ల వద్ద ప్రారంభమైన సూచీ.. ఓ దశలో 407 పాయింట్లు పెరిగి 74,741 గరిష్ఠానికి చేరింది. చివరి గంటలో అమ్మకాల ఒత్తిడి చోటు చేసుకోవడంతో 217 పాయింట్లు కోల్పోయి 74,115కు పడిపోయింది. ఓ దశలో 74,022 కనిష్ఠాన్ని చవి చూసింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 92 పాయింట్లు తగ్గి 22,460 వద్ద ముగిసింది. ఇండస్ఇండ్ బ్యాంక్, జొమాటో, లర్సన్ అండ్ టర్బో, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. మరోవైపు పవర్ గ్రిడ్, హిందుస్థాన్ యూనిలీవర్, ఇన్ఫోసిస్, నెస్లే ఇండియా, ఐటిసి షేర్లు అధికంగా లాభపడిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.5 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 2.1 శాతం చొప్పున నష్టపోయాయి. ఎఫ్ఎంసిజి మినహా మిగతా అన్ని రంగాల సూచీలు ప్రతికూలతను ఎదుర్కొన్నాయి. ఆటో, కన్స్యూమర్ డ్యూరబుల్స్, మెటల్, క్యాపిటల్ గూడ్స్, ఆయిల్, గ్యాస్, రియాల్టీ, పిఎస్‌యు బ్యాంక్ సూచీలు రెండు శాతం వరకు నష్టపోయాయి. మార్చిలో ఇప్పటి వరకు రూ.15,502 కోట్ల విలువ చేసే ఈక్విటీలను విదేశీ సంస్థాగత మదుపర్లు తరలించుకుపోయారు.



## వంకాయ వండినప్పుడు ఈ తప్పులు అస్సలు చేయకండి..!



తొలిఅడుగు, ఆరోగ్యం : వంకాయ ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే కూరగాయల్లో ఒకటి. దీంట్లో పుష్కలంగా పోషకాలు ఉండటంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కానీ కొన్ని ఆహార పదార్థాలతో కలిపి వంకాయ తినడం వల్ల శరీరానికి నష్టం కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు. వంకాయలో ఫోలేట్, మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ బి3, బీ6, బీటా కెరాటిన్, యాంటీ ఆక్సిడెంట్లు వంటి అనేక పోషకాలు ఉన్నాయి. ఫైబర్ అధికంగా ఉండటంతో కడుపు త్వరగా నిండినట్లు అనిపిస్తుంది. ఇది అధిక బరువును నియంత్రించడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా రక్తంలోని చక్కెర స్థాయిని నియంత్రించడంలో కూడా వంకాయ కీలక పాత్ర పోషిస్తుంది. కానీ వంకాయను కొన్ని ఆహార పదార్థాలతో కలిపి తినకూడదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. వంకాయ తినే సమయంలో పాలను తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. పాలు, వంకాయలను ఒకేసారి జీర్ణించుకోవడం కష్టమవుతుంది. దీని వల్ల మలబద్ధకం, కడుపు నొప్పి, ఇతర జీర్ణ సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. ముఖ్యంగా వంకాయతో కలిపి భోజనం చేసిన తర్వాత పాలు తాగడం వల్ల జీర్ణక్రియ సరిగ్గా జరగక, అసహజమైన లక్షణాలు కనిపించొచ్చు. వంకాయ వేడి స్వభావం కలిగి ఉండగా, పెరుగు చల్లని స్వభావాన్ని కలిగి ఉంటుంది. ఈ రెండు వ్యతిరేక గుణాలను కలిపి తింటే జీర్ణ సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. అయితే దీనిపై పూర్తి ఆధారాలు లేకపోయినా కొన్ని పరిశోధనలు మాత్రం వంకాయను పెరుగుతో కలిపి తినకూడదని సూచిస్తున్నాయి. అలవాటుగా చాలా మంది భోజనం చేసిన తర్వాత టీ తాగుతుంటారు. కానీ వంకాయ తిన్న వెంటనే టీ తాగితే శరీరానికి కావాల్సిన పోషకాలను శోషించుకునే సామర్థ్యం తగ్గిపోతుంది. టీ అనేది టానిన్ అధికంగా ఉండే పానీయంగా ఉండటంతో వంకాయలోని ఐరన్‌ను సరిగ్గా గ్రహించలేకపోతుంది. దీంతో రక్తహీనత సమస్యలు వచ్చే అవకాశం ఉంది. రెడ్ మీట్ జీర్ణమయ్యే ప్రక్రియ చాలాసేపు పడుతుంది. అదే విధంగా వంకాయ కూడా సమృద్ధిగా ఫైబర్ కలిగి ఉండటంతో రెండింటిని కలిపి తింటే కడుపులో అజీర్ణ సమస్యలు తలెత్తుతాయి. దీంతో కడుపు ఉబ్బరం, అసహజమైన గ్యాస్ సమస్యలు ఎదురయ్యే అవకాశముంది.

# బిర్యానీ, పులావ్.. ఆరోగ్యానికి ఏది మంచిది..?



తొలిఅడుగు, ఆరోగ్యం : బిర్యానీ, పులావ్ రెండూ రుచికరమైన వంటకాలే అయినా ఆరోగ్యపరంగా కొన్ని తేడాలు ఉంటాయి. బిర్యానీలో అధిక మసాలాలు, నూనె ఉండగా, పులావ్ తేలికగా తక్కువ మసాలాలతో తయారవుతుంది. దీని వల్ల తిన్న తర్వాత శరీరానికి లైట్‌గా అనిపిస్తుంది. మరి మీ ఆరోగ్యానికి ఏది మంచిది..? బిర్యానీ అంటే చాలా మందికి ఎంతో ఇష్టమైన వంటకం. దాని ఘాటైన మసాలాలు, ప్రత్యేకమైన వాసనలు, రుచికరమైన ముద్దలు విందు భోజనాన్ని తలపిస్తాయి. కానీ బిర్యానీ తరచుగా తినడం శరీరానికి మంచిదేనా..? బదులుగా మరో ఆరోగ్యకరమైన ఎంపిక ఏదైనా ఉందా..? ఇటీవల కాలంలో బిర్యానీ తినడం చాలా సాధారణమైంది. ఓసారి ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే తినే ఈ వంటకం. ఇప్పుడు వారానికి ఒకట్రెండుసార్లు తినే అలవాటుగా మారిపోయింది. చిన్నపాటి వేడుకలు, బోర్ కొట్టినప్పుడో, కుటుంబ సభ్యులు కలిసి వచ్చినప్పుడో బిర్యానీ ఆర్డర్ చేయడం లేక తయారు చేయడం కామన్ అయిపోయింది. కానీ మితిమీరిన బిర్యానీ భోజనం బరువు పెరగడం, కొలెస్ట్రాల్, రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలకు కారణమవుతోంది. ఈ తరుణంలో బిర్యానీకి ప్రత్యామ్నాయంగా పులావ్ మంచి ఎంపిక. ఇది కూడా రుచికరమే కానీ, అందులో మసాలాలు, నూనె తక్కువగా ఉండటంతో తేలికగా జీర్ణమవుతుంది. పులావ్ తయారీకి ఎక్కువగా కూరగాయలు ఉపయోగించడం వల్ల పోషకాలు శరీరానికి అందుతాయి. వెజిటేబుల్ పులావ్ అయితే మరింత ఆరోగ్యకరమైనదని చెప్పొచ్చు. పులావ్ సాధారణంగా తేలికగా ఉంటుందనే అభిప్రాయం చాలా మందిలో ఉంటుంది. కానీ వాస్తవానికి ఇది కూడా చాలా రుచికరమైన వంటకమే. దీని ప్రత్యేకత ఏమిటంటే మితమైన మసాలాలతో నెమ్మదిగా ఉడికించబడటమే. దీనికి మంచి కాంబినేషన్‌గా రైతా లేదా పప్పు తినొచ్చు. తేలికపాటి ఘాటుతో కమ్మని వాసనలతో, పులావ్ చాలా సంతృప్తికరమైన వంటకం. పులావ్ కేవలం వెజిటేరియన్స్‌కే కాదు నాన్‌వెజ్ ప్రియులకు కూడా రుచికరమైన ఆప్షన్లను అందిస్తుంది. మటన్ తెహ్రి, చికెన్ పులావ్, మీట్ బ్రోత్ రైస్ వంటి వంటకాలు, మసాలా ఘాటును తగ్గించి రుచిని పరిపూర్ణంగా అందించేలా చేస్తాయి. ఇప్పుడు బిర్యానీ ఘాటుగా ఉండగా పులావ్ లైట్‌గా అనిపించడానికి ప్రధాన కారణం తయారీ విధానం. పులావ్ లో అన్నం, కూరగాయలు, మసాలాలను కలిపి వేగంగా ఉడికిస్తారు. కానీ బిర్యానీ ని తయారు చేయడానికి ముందుగా మసాలాలతో మాంసాన్ని మారినేట్ చేసి పొరలుగా (లేయర్లుగా) సిద్ధం చేసి, తక్కువ మంటపై ఉడికిస్తారు. అదనంగా బిర్యానీని ఎక్కువగా బాస్మతి రైస్‌తో చేస్తారు. కానీ పులావ్‌ను వివిధ రకాల రైస్ లతో తయారు చేయవచ్చు. ఈ తేడాలను గుర్తుంచుకుని ఆరోగ్యానికి మేలు చేసే ఆహారాన్ని ఎంచుకోవడం అవసరం.

## దానిమ్మ తొక్కలతో మచ్చలేని మెరిసే అందం

తొలిఅడుగు, ఆరోగ్యం : ఆరోగ్యానికి మేలు చేసే పండ్లలో దానిమ్మ ముందు వరుసలో ఉంటుంది. దీని గింజలు ఆరోగ్యానికి మాత్రమే కాదు, అందాన్ని రెట్టింపు చేయడంలోనూ బలేగా ఉపయోగపడతాయి. ఫేషియల్ స్క్రబ్‌గా ఉపయోగించడం వల్ల ఎన్నో ప్రయోజనాలు పొందొచ్చని నిపుణులు అంటున్నారు. దానిమ్మ గింజలు ఆరోగ్యానికి మాత్రమే కాదు, అందాన్ని రెట్టింపు చేయడంలోనూ బలేగా ఉపయోగపడతాయి. ఫేషియల్ స్క్రబ్‌గా ఉపయోగించడం వల్ల ఎన్నో ప్రయోజనాలు పొందొచ్చని నిపుణులు అంటున్నారు. దానిమ్మపండులో ఔషధ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇది చర్మానికి సహజమైన మెరుపును అందిస్తుంది. దానిమ్మ పండు మాత్రమే కాదు దాని తొక్క, బెరడు, పువ్వులు మొదలైన అన్ని భాగాలు పోషకాలతో పాటు ఔషధ విలువలు నిండుగా ఉంటాయి. వీటిని సరైన పద్ధతుల్లో వాడితే చర్మం కాంతివంతంగా మారడమే కాకుండా, ముఖంపై ఉన్న మచ్చలు కూడా తగ్గుతాయి. సాధారణంగా ముఖం మీద నల్లటి మచ్చలు ఉంటే, అవి ముఖం అందాన్ని తగ్గిస్తాయి. కాబట్టి ముఖాన్ని కాంతివంతంగా, ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఇబ్బంది పడుతున్న వారు దానిమ్మ తొక్కలను ఉపయోగించి ఇంట్లోనే స్క్రబ్ తయారు చేసుకోవచ్చు. తద్వారా ముఖ సౌందర్యాన్ని పెంచుకోవచ్చు. ఈ స్క్రబ్ ని క్రమం తప్పకుండా ఉపయోగించడం వల్ల ముఖంపై నల్లటి మచ్చలు తగ్గుతాయి. అంతేకాకుండా చర్మం నుంచి మలినాలను తొలగించడంలోనూ సహాయపడుతుంది. ఇలా చేయడం వల్ల నల్లటి మచ్చలు తగ్గి, ముఖం శుభ్రంగా కాంతివంతంగా ఉంటుంది. దానిమ్మ తొక్కతో తయారు చేసిన స్క్రబ్‌ని ముఖానికి అప్లై చేయడం వల్ల మృత చర్మ కణాలు తొలగిపోతాయి. చర్మం మెరుపును కోల్పోవడానికి ఈ మృత కణాలే కారణం. కాబట్టి వాటిని సరిగ్గా తొలగిస్తే, చర్మం తాజాదనంతో మెరుస్తుంది. సాయంత్రం ఎండలో దానిమ్మ తొక్కలను బాగా ఎండబెట్టి, వాటిని మెత్తని పొడిగా రుబ్బుకోవాలి. దీనిని సురక్షితంగా నిల్వ చేసుకుని ముఖానికి వినియోగించడం వల్ల మంచి ఫలితాలు పొందొచ్చు. ఒక స్పూన్ దానిమ్మ తొక్కల పొడిని ఒక గిన్నెలో తీసుకుని అందులో టేబుల్ స్పూన్ చక్కెర, ఒక టేబుల్ స్పూన్ తేనె, ఒక టేబుల్ స్పూన్ అవకాడో నూనె వేసి బాగా కలుపుకోవాలి. ఈ మూడు పదార్థాలు కలిపితే మంచి స్క్రబ్ అవుతుంది. ఈ మిశ్రమాన్ని పేస్ట్ లా చేసి ముఖానికి రాసుకుంటే చర్మం కాంతివంతంగా మారుతుంది. అయితే స్క్రబ్ వేసుకునే ముందు, ముఖాన్ని బాగా కడగాలి. తర్వాత ఈ స్క్రబ్‌ని ముఖం మీద అప్లై చేసి బాగా మసాజ్ చేసుకోవాలి. మసాజ్ చేసి 10-15 నిమిషాలు అలాగే ఉంచి, ఆ తర్వాత నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల చర్మం మృదువుగా ఉండటమే కాకుండా కాంతివంతంగా కూడా మారుతుంది.



## పాలను ఎన్నిసార్లు మరిగిస్తున్నారు?



తొలిఅడుగు, ఆరోగ్యం : మార్కెట్ నుండి తెచ్చిన పాలు లేదా పెరట్లో ఉండే ఆవు ఇచ్చే పాలను వేడి చేసి చాలా మంది తాగుతారు. అయితే ఈ పాలను మరిగించే సరైన పద్ధతి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. ప్యాక్ చేసిన పాలు లేదా మార్కెట్ నుంచి తెచ్చిన పాలను బాగా వేడి చేసిన తర్వాత తాగడం ఆరోగ్యానికి మంచిది. కానీ కొంతమంది పాలను రోజు మొత్తంలో ఎన్నోసార్లు పదే పదే వేడి చేస్తుంటారు. పాలు పోషకమైనవి. అందుకే పాలను రోజువారీ ఆహారంలో భాగంగా అందరూ వినియోగిస్తారు. ఇందులో ప్రోటీన్, విటమిన్లు, ఖనిజాలు, కొవ్వు ఆమ్లాలు వంటి వివిధ రకాల పోషకాలు పుష్కలంగా ఉంటాయి. పాలు క్రమం తప్పకుండా తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. కానీ ఈ పాలను ఎలా వేడి చేయాలో? ఎంత సేపు వేడి చేయాలో మీరెప్పుడైనా ఆలోచించారా? మార్కెట్ నుండి తెచ్చిన పాలు లేదా పెరట్లో ఉండే ఆవు ఇచ్చే పాలను వేడి చేసి చాలా మంది తాగుతారు. అయితే ఈ పాలను మరిగించే సరైన పద్ధతి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. ప్యాక్ చేసిన పాలు లేదా మార్కెట్ నుంచి తెచ్చిన పాలను బాగా వేడి చేసిన తర్వాత తాగడం ఆరోగ్యానికి మంచిది. కానీ కొంతమంది పాలను రోజు మొత్తంలో ఎన్నోసార్లు పదే పదే వేడి చేస్తుంటారు. పాలను మరిగించడానికి కొన్ని మార్గాలు ఉన్నాయి. కానీ 10 నిమిషాల కంటే ఎక్కువ సేపు పాలను మరిగించకూడదు. ఎందుకంటే ఇలా చేయడం వల్ల పోషకాలను కోల్పోతుంది. పాలను ఐదు నుంచి పది నిమిషాలు మీడియం మంట మీద మాత్రమే మరిగించాలి. పాలను మరిగించే ముందు 1/4 భాగాన్ని శుభ్రమైన నీటిలో కలపాలి. నీటిని జోడించడం వల్ల పాల పోషక విలువలను కాపాడుకోవచ్చు. అలాగే, స్టవ్ మీద పాలు మరిగించేటప్పుడు నిరంతరం చెంచాతో పాలను కదిలిస్తూ ఉండాలి. పాలను వేడి చేసిన తర్వాత బహిరంగ ప్రదేశంలో నిల్వ చేయకూడదు. ఫ్రిజ్‌లో ఉంచాలి. అలాగే పాశ్చరైజ్డ్ పాలను ఖచ్చితంగా మరిగించే తాగాలి. పచ్చివి ఎట్టిపరిస్థితుల్లోనూ తాగకూడదు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# నాని నమ్మకానికి ప్రీమియర్ల పరీక్ష




తొలిఅడుగు, సినిమా : నిర్మాతగా నాని విపరీతమైన నమ్మకం పెట్టుకున్న కోర్ట్ ఇంకో మూడు రోజుల్లో విడుదల కానుంది. ఇంతకు ముందు ప్రొడ్యూసర్ గా అ!, హిట్ 1, హిట్ 2 తీసినప్పటికీ ఇప్పుడు చూపిస్తున్న కాన్ఫిడెన్స్ వేరే స్థాయిలో ఉంది. రెండు రోజుల ముందే ప్రీమియర్లకు రెడవుతున్నాడు. మీడియాకు, ప్రేక్షకులకు విడివిడిగా రేపటి నుంచే ప్లాన్ చేస్తున్నారని సమాచారం. కోర్ట్ లో ఎలాంటి స్టార్ క్యాస్టింగ్ లేదు. ప్రియదర్శి, సాయికుమార్, హర్షవర్ధన్, రోహిణీ లాంటి నోటెడ్ ఆర్టిస్టులున్నారు కానీ కంటెంట్ పరంగా ఇలాంటి కాన్సెప్ట్ లు కమర్షియల్ జనాలకు అంత సులభంగా రీచ్ కావు. కానీ నాని లెక్కలు వేరే ఉన్నాయి. ఎంత కోర్ట్ రూమ్ డ్రామా అయినా సరే మాస్ ని మెప్పించే ఎన్నో అంశాలు ఇందులో ఉన్నాయని నమ్ముతున్నాడు. నచ్చకపోతే నా హిట్ 3 చూడొద్దని పిలుపు ఇవ్వడం ఆల్రెడీ ఫ్యాన్స్ లో హాట్ టాపిక్ అయ్యింది. నిజానికి మార్చి 14 మంచి స్లాట్. పరీక్షల సీజన్ అయినా సరే సాధారణ ప్రేక్షకులకు బాక్సాఫీస్ దగ్గర పెద్దగా ఆప్షన్లు లేవు, ఛావా ఒకటే స్టడీగా ఉండగా రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ ఫైనల్ రన్ కు దగ్గరలో ఉంది. మజాకా చాప్టర్ ముగిసిపోయింది. కిరణ్ అబ్బవరం దిల్ రుబా ఒకటే పోటీలో ఉంది. కాకపోతే రెండు సినిమాలు సంబంధం లేని జానర్లు కావడంతో కాంపిటీషన్ అనుకోవడానికి లేదు. సో నాని నమ్మకానికి ప్రీమియర్లు పెద్ద పరీక్షే పెట్టబోతున్నాయి. టాక్ ఖచ్చితంగా పాజిటివ్ గా వస్తేనే తను అన్న మాటలకు వెయిట్ వస్తుంది. ట్రైలర్ చూశాక కనివిని చూడనిది అందులో కనిపించలేదు కానీ అసలైన కంటెంట్ కట్టిపడేసేలా ఉంటుందని నాని బలంగా నమ్ముతున్నాడు. ప్రమోషన్లు దగ్గరుండి చూసుకుంటున్నాడు.

# వెంకీ.. నెక్ట్స్ సినిమా ఎవరితో

తొలిఅడుగు, సినిమా : సీనియర్ హీరో విక్టరీ వెంకటేష్ ఈ సంక్రాంతికి 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంలో సెన్సేషనల్ హిట్ కొట్టారు. మిడ్ రేంజ్ బడ్జెట్లో తెరకెక్కిన ఈ ఫ్యామిలీ మూవీ ఏకంగా రూ.300 కోట్ల వసూళ్లు రాబట్టి ట్రేడ్ వర్గాలను షాక్‌కు గురి చేసింది. చాలా ఏళ్లుగా నంబర్స్ గేమ్‌లో బాగా వెనుకబడిపోయిన వెంకీ.. ఈ చిత్రంతో తన సత్తాను చూపించారు. దీంతో ఆయన తర్వాత చేయబోయే సినిమా పట్ల అభిమానుల్లో అమితాసక్తి నెలకొంది. ఐతే వెంకీ ఒక ఫామ్‌లో లేని దర్శకుడితో జట్టు కట్టబోతున్నట్లు వార్తలు రావడంతో ఫ్యాన్స్ కొంచెం షాకయ్యారు. ఆ దర్శకుడే సురేందర్ రెడ్డి. ఒకప్పుడు అతనొక్కడే, కిక్, రేసు గుర్రం లాంటి బ్లాక్ బస్టర్లు ఇచ్చిన సురేందర్‌కు చాలా ఏళ్లుగా సరైన విజయం లేదు. చివరి చిత్రం 'ఏజెంట్' పెద్ద డిజాస్టర్ అయింది. దాని కంటే ముందు చేసిన 'సైరా' ఓ మోస్తరుగా ఆడింది. అంతకుముందు తీసిన 'కిక్-2' కూడా డిజాస్టరే. 'ఏజెంట్' తర్వాత అడ్రస్ లేకుండా పోయిన సురేందర్.. వెంకీ కోసం ఒక యాక్షన్ ఎంటర్టైనర్ కథ రెడీ చేశాడని.. వెంకీ కూడా ఈ సినిమా చేయడానికి సుముఖంగానే ఉన్నాడని వార్తలు వచ్చాయి. ఐతే 'సంక్రాంతికి వస్తున్నాం'తో మంచి ఊపుమీదున్న వెంకీ.. ఫాంలో లేని సూరితో జట్టు కట్టడం అవసరమా.. అయినా తన శైలిలో ఫ్యామిలీ ఎంటర్టైనర్లు చేసుకోక, యాక్షన్ సినిమాలు ఎందుకు అనే ప్రశ్నలు తలెత్తాయి. ఐతే ఇంకా ఆ ప్రాజెక్టు కన్ఫమ్ కాకముందే.. ఇప్పుడు వెంకీ అభిమానులను కంగారు పెట్టే మరో న్యూస్ తెరపైకి వచ్చింది. గతంలో వెంకీతో 'లక్ష్మీ' సినిమా తీసిన సీనియర్ దర్శకుడు వి.వి.వినాయక్ మళ్లీ ఆయనకో కథ చెప్పారని.. సంప్రదింపులు జరుగుతున్నాయని ప్రచారం జరుగుతోంది.





# నేను దయ్యాన్ని కాదు

తొలిఅడుగు, సినిమా : హార్రర్ సినిమాల్లో దయ్యాల పాత్రలు పోషించిన కథానాయికలు చాలామందే ఉన్నారు. ఒకప్పుడంటే దయ్యాల పాత్రలు చేయడానికి స్టార్ హీరోయిన్లు వెనుకంజ వేసేవారు కానీ.. 'చంద్రముఖి' తర్వాత పరిస్థితి మారిపోయింది. అందులో జ్యోతిక దయ్యం పాత్రలో అద్భుత అభినయంతో ప్రశంసలు అందుకోవడంతో మంచి పెర్ఫామెన్స్ ఇవ్వడానికి ఈ పాత్రలు మంచి ఛాయిస్ అని హీరోయిన్లు భావించి వీటికి ఓకే చెప్పడం కామన్ అయింది. నయనతార, తమన్నా సహా ఎంతోమంది స్టార్ హీరోయిన్లు దయ్యాల పాత్రలు పోషించారు. ప్రస్తుతం తెలుగులో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'రాజా సాబ్'లో ప్రభాస్ సైతం దయ్యంగా కనిపించనున్నట్లు సంకేతాలు కనిపిస్తున్నాయి. ఇందులో హీరోయిన్ నిధి అగర్వాల్ సైతం దయ్యం క్యారెక్టర్ చేస్తున్నట్లు ప్రచారం జరిగింది. కానీ ఆ ప్రచారాన్ని నిధి ఖండించింది. తాను 'రాజా సాబ్'లో చేస్తున్నది దయ్యం క్యారెక్టర్ కాదని ఆమె స్పష్టం చేసింది. వినోదాత్మకంగా సాగే ఈ చిత్రంలో తన పాత్ర అందరినీ ఆశ్చర్యపరుస్తుందని ఆమె చెప్పింది. అదే సమయంలో అది రెగ్యులర్ గ్లామర్ క్యారెక్టర్ కాదని చెప్పిన నిధి.. ఇందులో పెర్ఫామెన్స్‌కు స్కోప్ ఉంటుందని నిధి తెలిపింది. ఇక తాను నటిస్తున్న మరో భారీ చిత్రం హరిహర వీరమల్లు గురించి నిధి మాట్లాడుతూ.. "ఇదొక పీరియాడిక్ యాక్షన్ డ్రామా. పవన్ కళ్యాణ్ గారితో నటించడం ఎప్పటికీ మరిచిపోలేని అనుభవం. ఆయన ఒక మేధావి. సాహిత్యం మీద ఎంతో పట్టు ఉంది. పవన్ గారు డిప్యూటీ సీఎం కాకముందే ఆయనతో షూటింగ్ చేశాను.

# ఇంత ప్రేమేంటి బోనీ సాబ్





తొలిఅడుగు, సినిమా : ప్రపంచంలో ఎవరికైనా కన్నబిడ్డల తర్వాతే ఏదైనా. దీనికి సినిమా హీరోలు, నిర్మాతలు ఎవరూ మినహాయింపు కాదు. బోనీ కపూర్ దాన్ని రుజువు చేసే పనిలో ఉన్నారు. పెద్దమ్మాయి జాన్వీ కపూర్ కెరీర్ దక్షిణాదికి వచ్చాక సెట్టయిపోయింది. వరసగా జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్ లతో ప్యాన్ ఇండియా ప్రాజెక్టులు పట్టేసింది. అల్లు అర్జున్, నాని తర్వాతి సినిమాలకు ఆమెనే పరిశీలిస్తున్నారు. హిందీలో ఎన్ని చేసినా ఎంత బాగా నటించినా రాని పేరు తెలుగులో రావడం విశేషం. ఇప్పుడు టాపిక్ తన గురించి కాదు. జాన్వీ చెల్లెలు ఖుషి కపూర్ మీద సోషల్ మీడియాలో ఎలాంటి ఫీడ్ బ్యాక్ ఉందో తెలిసిందే. ఖుషివి ఇప్పటిదాకా మూడు సినిమాలొచ్చాయి. మొదటిది ఆర్చీస్ ఓటిటిలో అయినా సరే డిజాస్టర్ అందుకుంది. నటనకు ఎలాంటి కాంప్లిమెంట్స్ రాలేదు. రెండోది లవ్ యాపా. తమిళ బ్లాక్ బస్టర్ లవ్ టుడేని రీమేక్ చేస్తే దక్కిన ఫలితం సున్నా. ఇటీవలే నెట్ ఫ్లిక్స్ లో సైఫ్ కొడుకు ఇబ్రహీం నాదానియాన్ లో దర్శనమిచ్చింది. ఇది ఏకంగా ట్రోలింగ్ మెటీరియల్ అయిపోయి ఖుషి కపూర్ మీద మాములు నెగటివిటీ రాలేదు. అయినా సరే ఖుషితో మామ్ 2 తీస్తానని బోనీ కపూర్ ప్రకటించారు. దివంగత శ్రీదేవి చివరి సినిమాగా 2017లో రిలీజైన మామ్ మంచి క్రైమ్ రివెంజ్ డ్రామాగా బాక్సాఫీస్ వద్ద హిట్ సాధించింది. ఇప్పుడు దానికి కొనసాగింపు అంటే పెద్ద రిస్కే. ఎందుకంటే మామ్ సీరియస్ సబ్జెక్టు. ఖుషి కపూర్ నుంచి పెర్ఫార్మన్స్ పరంగా చాలా డిమాండ్ ఉంటుంది.

# భారత రెజ్లింగ్ సమాఖ్యపై సస్పెన్షన్ ఎత్తివేత




తొలిఅడుగు, : దేశవ్యాప్తంగా ఉన్న రెజ్లర్లకు శుభవార్త. భారత రెజ్లింగ్ సమాఖ్య పై సస్పెన్షన్‌ను క్రీడా మంత్రిత్వ శాఖ ఉపసంహరించుకుంది. ఫెడరేషన్ స్థితి చీూఖీ గా పునరుద్ధరించబడింది. దేశీయ, అంతర్జాతీయ టోర్నీలకు జాతీయ జట్ల ఎంపికకు మార్గం సుగమం చేస్తూ క్రీడా మంత్రిత్వ శాఖ మంగళవారం సస్పెన్షన్‌ను ఎత్తివేసింది. అండర్-15 మరియు అండర్-20 జాతీయ ఛాంపియన్‌షిప్‌లను హడావిడిగా ప్రకటించడంపై కోపంతో క్రీడా మంత్రిత్వ శాఖ 24 డిసెంబర్ 2023న ఔఖీ× ని సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు అది పునరుద్ధరించబడింది. హిందుస్థాన్ టైమ్స్ నివేదిక ప్రకారం.. డిసెంబర్ 21, 2023న జరిగిన ఎన్నికలలో సంజయ్ సింగ్ నేతృత్వంలోని ప్యానెల్ గెలిచింది. అయితే ఔఖీ× మాజీ చీఫ్ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ బలమైన కోట అయిన గోండాలోని నందిని నగర్ జాతీయ ఛాంపియన్‌షిప్‌కు వేదిక కావడం పట్ల ప్రభుత్వం అసంతృప్తిగా ఉన్నందున ఔఖీ× సస్పెండ్ చేసింది. ఔఖీ× తన పనిని.. వ్యవస్థను మెరుగుపరిచిందని, అందుకే సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని నిర్ణయించినట్లు ఇప్పుడు మంత్రిత్వ శాఖ తన ఆర్డర్‌లో తెలిపింది. దీని వల్ల రెజ్లర్లు ఎంతో ప్రయోజనం పొందుతారు. సీనియర్ రెజ్లర్లు అంతర్జాతీయ టోర్నీలకు ట్రయల్స్ ఇవ్వగలుగుతారు. జూనియర్ రెజ్లర్లు రాష్ట్ర స్థాయిలో ఆడేందుకు ట్రయల్స్ ఇవ్వగలరు. ఫెడరేషన్ మాజీ అధిపతి బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ 7 మంది మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించారని ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. నిందితులను అరెస్టు చేయాలంటూ జంతర్‌మంతర్ వద్ద రెజ్లర్లు ఆందోళనకు దిగారు. ఈ కాలంలో జరిగిన గందరగోళాన్ని యావత్ దేశం, ప్రపంచం చూసింది. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా తీవ్ర నిరసన వ్యక్తమైంది. బ్రిజ్ భూషణ్‌ను ఆ పదవి నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. 2023 డిసెంబర్‌లో జరిగిన ఫెడరేషన్ ఎన్నికలను రద్దు చేయాలని, కొత్త నియామకాలు చట్టవిరుద్ధమని ప్రకటించాలని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీని తరువాత, 21 డిసెంబర్ 2023న తిరిగి ఎన్నికలు నిర్వహించబడ్డాయి. బ్రిజ్ భూషణ్ సహచరుడు సంజయ్ సింగ్‌ను చీఫ్‌గా నియమించారు.

# ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్‌గా టీమిండియా స్టార్ ఆల్ రౌండర్?




తొలిఅడుగు, : ఛాంపియన్స్ ట్రోఫీ ముగిసిన తర్వాత అభిమానులు ఇప్పుడు మార్చి 22 నుండి ప్రారంభమయ్యే ×ూూ 2025 కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పటి వరకు ఈ లీగ్‌కు పది జట్లకు తొమ్మిది జట్లు తమ కెప్టెన్‌లను ప్రకటించాయి. ఇప్పటి వరకు ఢిల్లీ క్యాపిటల్స్ మాత్రమే కెప్టెన్‌గా ప్రకటించలేదు. అయితే ఇప్పుడు బయటకు వస్తున్న అప్ డేట్స్ ప్రకారం కెప్టెన్ గా టీమిండియా స్టార్ ఆల్ రౌండర్ అక్షర్ పటేల్ పేరు ముందంజలో ఉంది. ×ూచీూ లోని ఒక నివేదిక ప్రకారం.. కెప్టెన్ కోసం ఫ్రాంచైజీ ఖూ రాహుల్ పేరును కూడా పరిగణనలోకి తీసుకుంది. అయితే అతను తన బ్యాటింగ్‌పై పూర్తిగా దృష్టి పెట్టాలని నిర్ణయించుకున్నాడు. దీనిపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. కానీ త్వరలోనే ఇది జరగనుందని సమాచారం. ఐపీఎల్ 2025కి ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్‌గా అక్షర్ పటేల్‌ను నియమించే అవకాశం ఉంది. జట్టు కెఎల్ రాహుల్‌ను కెప్టెన్‌గా చేయమని కోరింది. అయితే అతను రాబోయే టోర్నమెంట్‌లో ఆటగాడిగా సహకారం అందించాలనుకుంటున్నాడు. అక్షర్ కెప్టెన్సీ రికార్డును పరిశీలిస్తే.. అతను ఇప్పటి వరకు ఐపీఎల్‌లో కెప్టెన్సీ చేయలేదు. అయినప్పటికీ అతను చాలా సీజన్లలో ఢిల్లీ క్యాపిటల్స్‌కు కీలక ఆటగాడిగా ఉన్నాడు. అక్కడ అతను తన ఆల్ రౌండ్ సామర్థ్యాన్ని ప్రదర్శించాడు.

# ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ సమయంలో పీసీబీ చీఫ్ ఎందుకు లేరు?




తొలిఅడుగు,: ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో న్యూజిలాండ్‌ను ఓడించి టీమ్ ఇండియా టైటిల్ గెలుచుకుంది. ఇదే సమయంలో టోర్నమెంట్ ట్రోఫీని అందజేసేటప్పుడు పాకిస్తాన్ క్రికెట్ బోర్డు అధికారి ఎవరూ వేదికపైకి రాలేదు. దీనిపై పాకిస్తాన్ మాజీ ఆటగాళ్ళు విమర్శలు గుప్పిస్తున్నారు. దీనికి సంబంధించి టోర్నీ ముగిసిన తర్వాత మాజీ క్రికెటర్ షోయబ్ అక్తర్ ప్రకటన కూడా వెలువడింది. ఇదే సమయంలో ఈ విషయానికి సంబంధించి అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఇప్పుడు స్పందించింది. ట్రోఫీని ఇచ్చే సమయంలో పీసీబీ అధికారి ఎవరూ వేదికపై ఎందుకు లేరనేది స్పష్టత ఇచ్చింది. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ వేడుకకు పీసీబీ అధికారి ఎందుకు హాజరు కాలేదు? ముగింపు వేడుకలకు బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, న్యూజిలాండ్ క్రికెట్ డైరెక్టర్ రోజర్ టూస్, ఐసీసీ చైర్మన్ జే షా హాజరు కాగా, ఈసారి ఛాంపియన్స్ ట్రోఫీకి పాకిస్థాన్ ఆతిథ్యమిచ్చింది. ఎన్‌డిటివి నివేదిక ప్రకారం.. పీసీబీ చీఫ్ మొహ్సిన్ నఖ్వీని వేదికపైకి తీసుకురావడానికి ఐసిసి సిద్ధమైందని, అయితే అతను రాలేనప్పుడు ఐసీసీ ప్రణాళికలను మార్చిందని పిసిబి మూలం పేర్కొంది. ఈ వివరణను పాకిస్థాన్ తిరస్కరించిందని నివేదిక పేర్కొంది. అంతేకాకుండా టోర్నమెంట్ సమయంలో ఆతిథ్య దేశంగా పాకిస్థాన్ హోదా విషయంలో అనేక తప్పులు చేసిందని జదీ పేర్కొంది. మొహ్సిన్ నఖ్వీ అందుబాటులో లేడు. ఫైనల్ కోసం దుబాయ్ రాలేదు అని ఐసిసి అధికారి జియో టివిలో తెలిపారు. ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, చైర్మన్ లేదా జజూూ వంటి అవార్డుల వేడుకకు హాజరు కావడానికి హోస్ట్ బోర్డు అధిపతిని మాత్రమే ఆహ్వానిస్తుంది. ఇతర బోర్డు అధికారులు, వేదిక వద్ద ఉన్నా లేకున్నా, స్టేజ్ ప్రొసీడింగ్స్‌లో భాగం కాదని ఆయన వివరించారు.

# జట్టులో సైలెంట్ హీరో అతడే..




తొలిఅడుగు, : 2025 ఛాంచపియన్స్ ట్రోఫీలో భాగంగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత జట్టు విజయం సాధించింది. ఈ క్రమంలో ఛాంపియన్స్ ట్రోఫీని మూడు సార్లు అందుకున్న తొలి జట్టుగా రికార్డు సృష్టించింది. అంతేకాక.. వరుసగా రెండు ఐసిసి ట్రోఫీలను భారత్ అందించిన కెప్టెన్‌గా రోహిత్ కూడా రికార్డుల్లోకి ఎక్కాడు. అయితే ఈ మ్యాచ్ విజయం తర్వాత ఓ ప్లేయర్‌పై సర్వత్ర ప్రశంసల వర్షం కురుస్తోంది. అతనే శ్రేయస్ అయ్యర్. ఈ టోర్నమెంట్‌లో శ్రేయస్ ఆడిన ప్రతీ మ్యాచ్‌లో రాణించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. టోర్నమెంట్‌లో ఐదు ఇన్నింగ్స్ ఆడిన శ్రేయస్ 243 పరుగులు చశాడు. ఈ సందర్భంగా శ్రేయస్‌ను సైలెంట్ కిల్లర్‌గా అభివర్ణించాడు. రోహిత్ శర్మ. 'శ్రేయస్ మాకు దొరికిన సైలెంట్ హీరో. మిడిలార్డర్‌లో అతను చాలా కీలకమైన ఆటగాడు. నేను ఔట్ అయ్యాకు అక్షర్‌తో కలిసి మంచి భాగస్వామ్యాన్ని జత చేశాడు. అది జరగకపోయి ఉంటే మ్యాచ్ ఫలితం మరోలా ఉండేది. అతను ఒత్తిడిలో కూడా అద్భుతంగా ఆడుతాడని' రోహిత్ పేర్కొన్నాడు.

# జట్టులో ఐదుగురు భారతీయులకు చోటు




తొలిఅడుగు, : ఛాంపియన్స్ ట్రోఫీ-2025 అత్యుత్తమ ఆటగాళ్లతో కూడిన జట్టును అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) ప్రకటించింది. ఈ జట్టులో టీమిండియా రన్ మెషిన్ విరాట్ కోహ్లీ సహా ఆరుగురు భారత ఆటగాళ్లకు చోటు దక్కింది. న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్‌కు టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్ కెప్టెన్సీగా ఎంపికయ్యాడు. భారత ఆటగాడు కేఎల్ రాహుల్‌ను వికెట్ కీపర్‌గా, న్యూజిలాండ్ ఓపెనర్ రచిన్ రవీంద్ర, అఫ్ఘానిస్థాన్ ఓపెనర్ ఇబ్రహీం జర్దాన్‌లకు ఈ టీమ్‌లో ఓపెనర్‌లుగా స్థానం కల్పించింది. వన్ డౌన్‌లో విరాట్ కోహ్లీ, సెకండ్ డౌన్‌లో శ్రేయాస్ అయ్యర్ చోటు దక్కించుకున్నారు. కేఎల్ రాహుల్, న్యూజిలాండ్ ప్లేయర్ గ్లెన్ ఫిలిప్స్, అఫ్ఘానిస్థాన్ ప్లేయర్ అజ్మతుల్లా ఒమర్‌జారు, కెప్టెన్ మిచెల్ శాంట్నర్‌లను మిడిల్ ఆర్డర్‌లో ఉండగా%ూ% బౌలర్ల కోటాలో మహ్మద్ షమీ, మ్యాట్ హెన్రీ, వరుణ్ చక్రవర్తిలకు చోటు కల్పించింది. భారత్‌కే చెందిన మరో బౌలర్ అక్షర్ పటేల్‌ను 12వ ఆటగాడిగా సెలెక్ట్ చేసింది. టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్‌లోని మొత్తం 12మంది ఆటగాళ్లలో ఆరుగురు ఇండియన్స్, నలుగురు కివీస్ ఆటగాళ్లు, ఇద్దరు అఫ్ఘానిస్థానీ ప్లేయర్స్ ఉన్నారు.